వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, నవంబరు 30, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ.. ఎస్సై ఉద్యోగానికి రాజీనామా

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ సూర్యాపేట జిల్లాలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక ఎస్సై స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆయన పదవీ కాలం మరో ఐదు నెలలు ఉండగానే ఎన్నికలు రావడంతో, స్వగ్రామంలో పోటీ చేయాలనే ఆకాంక్షతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. కోదాడలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. కోదాడ మండలం పరిధిలోని ఆయన స్వగ్రామం గుడిబండలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు.



# తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డు కాంగ్రెస్సే

- తెలంగాణకు ప్రధాన విఘాతశక్తిగా కేటీఆర్ విమర్శ
- బీఆర్ఎస్ దీక్షా దివస్ కార్యక్రమంలో కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్
- "ఉద్యమ రక్తంతో ముద్దాడినచరిత్ర కాంగ్రెస్సుదే" అంటూ మండిపాటు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ దాడులే జరుగుతున్నాయన్న ఆరోపణ
- ఢిల్లీ-గుజరాత్ శక్తులకు వశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం అని వ్యాఖ్య
- తెలంగాణ సిద్ధాంతాన్ని మళ్లీ బలోపేతం చేస్తామని హామీ



హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డుగా నిలిచిన శక్తి ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్‌నేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ఆకాంక్షలను ముంచెత్తిన పార్టీగా కాంగ్రెస్‌ను ముద్ర వేశారు. ఉద్యమ కాలంలో తెలంగాణ యువత, విద్యార్థుల ప్రాణాలు బలయ్యేలా రాజకీయ ప్రయోజనాలు చూసిన పార్టీ కాంగ్రెస్‌నేనని కేటీఆర్ ఆరోపించారు. ఉద్యమ నాయకత్వాన్ని అణచివేయడానికి ఆ పార్టీ అనేక వేషాలేసిందని అన్నారు. ఉద్యమ కాలంలోని పాత్ర ఏమిటో కూడా స్పష్టత లేని కొంతమంది నేతలు ఈరోజు ఉద్యమ పురాణాలు చెబుతున్నారనడం ఆయన వ్యాఖ్య. రాష్ట్ర జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా అపప్రథలు సృష్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జలాల ప్రవాహం నిలిచిపోవడానికి విపక్షాలే కారణమని, ప్రజా ప్రయోజనం కంటే రాజకీయ లాభాలు మించి కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్న పాలన పూర్తిగా బాహ్య శక్తుల ఆధిపత్యంలో ఉందన్నారు. నెలలో ఎన్నోసార్లు ఢిల్లీ ధవళభవనాలు తిరిగొచ్చే నాయకత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టలేదని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో

(మిగతా 2వ పేజీలో)



### భవిష్యత్ విద్యుత్ అవసరాలే
# కొత్త ప్రాజెక్టుల లక్ష్యం
### : డిప్యూటీ సీఎం భట్టి

- విద్యుత్‌పై విపక్షాల ఆరోపణలు ఆధారరహితం
- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యానికి శక్తి రంగమే మూలస్తంభం
- 2034-35 నాటికే భారీ డిమాండ్-లోటు ఉద్భతం అవనున్నదని అంచనా
- థర్మల్ ఆధారాన్ని పెంచకపోతే గ్రిడ్ ప్రమాదంలో పడే అవకాశం
- సంప్రదాయేతర ఇంధన ప్రణాళికల్లో పూర్వ ప్రభుత్వ నిర్లక్ష్యం
- పారదర్శక టెండర్లతోనే కొత్త థర్మల్ యూనిట్లు ప్రారంభం
- విరుద్ధ ప్రచారం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే

హైదరాబాద్, నవంబర్ 29: రాష్ట్ర విద్యుత్ రంగంలో కొత్త ప్రాజెక్టులు కేవలం భవిష్యత్ అవసరాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయాలేనని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వేల కోట్ల అవినీతి కోసం విద్యుత్ యూనిట్లు ప్రణాళికలో పెట్టారన్న బీఆర్ఎస్ ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని ఆయన తేల్చిచెప్పారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవర్‌పాయింట్‌తో వివరాలు వెల్లడించారు. "2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల అంతర్జాతీయ ప్రమాణాల జీడీపీ స్థాయికి తీసుకెళ్లాలంటే శక్తి రంగం స్థిరంగా, నిరంతరాయంగా ఉండాలి" అని భట్టి పేర్కొన్నారు. ప్రస్తుతం తలసరి విద్యుత్ వినియోగం 2,349 యూనిట్లు కాగా, అమెరికా, జపాన్, చైనా వంటి దేశాలతో సమానస్థాయికి చేరడమే లక్ష్యమని చెప్పారు. సీఈఏ అంచనాల ప్రకారం రాష్ట్ర విద్యుత్ డిమాండ్ ప్రతి సంవత్సరం వేగంగా పెరుగుతుందని

(మిగతా 2వ పేజీలో)

# విద్యుత్ గణాంకాల్లో గందరగోళం
### ::: డిప్యూటీ సీఎంపై హరీశ్‌రావు విమర్శలు

- విద్యుత్ శాఖ డేటాపై భట్టి విక్రమార్క తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ ఆరోపణ
- శ్వేతపత్రం-క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలో గణాంకాలు విరుద్ధంగా ఉన్నట్టు ఆరోచన
- సోలార్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీపై ప్రభుత్వ లెక్కల్లో స్పష్టత లేకపోవడంపై ప్రశ్నలు



హైదరాబాద్, నవంబర్ 29: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖపై చేసిన ప్రజంటేషన్‌లో గణాంకాలు పరస్పర విరుద్ధంగా ఉండడం, వాస్తవాలకు దూరంగా ఉండడం ఆందోళన కలిగించే విషయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు విమర్శించారు. రెండు సంవత్సరాలుగా శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ వివరాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం

(మిగతా 2వ పేజీలో)

## జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది: టీపీసీసీ చీఫ్



- యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్
- యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సూచన
- కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు ఉంటాయని వ్యాఖ్య



### బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన..
## రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

- నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం
- వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళనలు
- ప్రయాణికుల ఫిర్యాదులతో స్పందించిన మానవ హక్కుల కమిషన్

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. ముగిసిన మొదటి విడత నామినేషన్లు

- ఈరోజు సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు




# ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒకటే: కిషన్‌రెడ్డి

### ప్రజాతీర్పును వక్రీకరించే ప్రయత్నాల్లో 2 పార్టీల ఔత్సాహ్యం సమానమని ఆరోపణ

- బీసీల హక్కులను కాంగ్రెస్-బీఆర్ఎస్ ఇద్దరూ దెబ్బతీశారని కేంద్రమంత్రి వ్యాఖ్య
- బిహార్‌ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ చేసిన రిజర్వేషన్ వాగ్దానాలు అమలుకాలేదన్న విమర్శ
- బీసీ జనాభా లెక్కలు మార్చి అన్యాయం చేసినవారికి మాట్లాడే హక్కులేదని ఫైర్
- గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ ఎదిరిస్తుందని స్పష్టం
- త్వరలో ప్రధాని మోదీ వరంగల్ పర్యటనకు వస్తారని సంకేతాలు
- ఫిరాయింపులకు ప్రోత్సాహమే రెండు పార్టీల ధోరణి



వరంగల్ : పార్టీ మార్పులను ప్రోత్సహించి ప్రజా అభిమతాన్ని కాలరాస్తున్న విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే తీరు అవలం బిస్తున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మండిపడ్డారు. వరంగల్ పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయను "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను

(మిగతా 2వ పేజీలో)



# అధిష్ఠానం మాటే మా నిర్ణయం
### ::: సిద్ధరామయ్య-డీకే ఐక్య ప్రకటన

- సీఎం, డిప్యూటీ సిఎం భేటీతో నాయకత్వ వివాదానికి ముగింపు సంకేతాలు
- హైకమాండ్ నిర్ణయానికి ఇద్దరూ కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ
- వచ్చే ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ
- బీజేపీ-జేడీఎస్ ఆరోపణలు రాజకీయ ప్రజ్ఞాపూర్వకమని విమర్శ

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..

# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**ఈరోజు సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**




తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది

**యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్**

**యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సూచన**

**కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు ఉంటాయని వ్యాఖ్య**



జంపింగ్ పాలిటిక్స్‌తో (ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి) కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లను ఎంతగానో అభిమానిస్తారని ఆయన తెలిపారు. యువతకు మరింత మంచి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో యువతకు ఉన్నత పదవులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన.. రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

**నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం**

**వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళనలు**

**ప్రయాణికుల ఫిర్యాదులతో స్పందించిన మానవ హక్కుల కమిషన్**



దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్చార్సీ) రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసింది. వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న ట్రావెల్ ఏజెన్సీల పట్ల కఠినంగా వ్యవహరించాలని, రూల్స్ కు అనుగుణంగా లేని బస్సులను పక్కన పెట్టాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదంతో పాటు దేశవ్యాప్తంగా పలుచోట్ల రన్నింగ్ బస్సుల్లో మంటలు ఎగిసిపడి ప్రయాణికులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ప్రైవేటు బస్సుల్లో భద్రతపై జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేసింది. దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల్లో సగానికి పైగా ఏసీ బస్సులే. బస్సు లోపలి భాగం ఇరుకుగా ఉండడంతో ప్రమాదం జరిగినపుడు వెంటనే బయటపడే అవకాశం తక్కువ. బస్సుల కండిషన్ పై తనిఖీల విషయంలో ట్రావెల్స్ కంపెనీలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతీ బస్సులోనూ అగ్ని ప్రమాదాలను నియంత్రించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో చాలావరకు ఇలాంటి వ్యవస్థ ఏదీ లేదు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం**

**కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం**



నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాం టీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శు క్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్ లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరి న్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధి కారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సం ఘాలకే అప్పగించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వం ̍లోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చా రు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాం టీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒకటే: కిషన్‌రెడ్డి

దళంలోకి లాగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పద్ధతిని అనుసరిస్తోంది" అని వ్యాఖ్యానించారు. తమ పార్టీలో చేరాలనుకున్నవారిని మాత్రం రాజీనామా చేసినప్పుడే అంగీకరించామని స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ 42% రిజర్వేషన్ల వాగ్దానం చేసి, అమల్లో మాత్రం బీసీలకు నష్టం జరిగేలా చర్యలు తీసుకుందని విమర్శించారు. అలాగే బీసీ జనాభాను తక్కువగా చూపి న్యాయాన్ని వక్రీకరించిన బీఆర్ఎస్ ఇప్పుడు రిజర్వేషన్లపై మాట్లాడటం మరింత ఆశ్చర్యకరమని అన్నారు. "ముస్లింలు పోటీ చేయగల కోటాలను బీసీలకు కేటాయించినట్టుగా చూపించడం వల్ల అసలు బీసీలకు లాభం చేరడం లేదు" అని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి వందే భారత్‌లో వరంగల్ చేరుకున్న కిషన్‌రెడ్డి స్టేషన్ పనులను పరిశీలించి 'చాయ్ పే చర్చ' నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించారు. గ్రేటర్ వరంగల్‌ను విభజించటం, పారిశ్రామిక వాడలను తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రజలను నష్టపరుస్తాయన్నారు. "హిల్ట్ పి వంటి వ్యవహారాల వెనుకున్న అవినీతిని వెలుగులోకి తీసుకురావడంలో బీజేపీ పోరాటం కొనసాగుతుంది" అని తెలిపారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి, టెక్స్‌టైల్ పార్క్ పురోగతి, కాజీపేట యూనిట్ నిర్మాణం వేగవంతం అవుతున్నాయని వివరించిన ఆయన, మామునూరు విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. "టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్టులో భూమిపూజ చేయేందుకు త్వరలోనే ప్రధాని మోదీ వస్తారు" అని కిషన్‌రెడ్డి ప్రకటించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల కోట్ల ఎంఎస్‌పీ చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ సీజన్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను 123కి పెంచినట్లు వెల్లడించారు.

## తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డు కాంగ్రెస్సే

రాష్ట్ర ప్రయోజనాలను రక్షించే నేత ఒక్కరైనా కనిపించడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడటానికి బీఆర్ఎస్ మళ్లీ పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసిందని, త్వరలో గులాబీ జెండా తిరిగి అధికారంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి ప్రతిష్ఠను నిలబెట్టడం తమ పార్టీ బాధ్యత అని చెప్పారు. దీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షకు సంబంధించిన అరుదైన ఫొటోలను ప్రదర్శించారు. ఉద్యమం నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన కీలక ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో చూపించారు. అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కేసీఆర్ ఉద్యమ చరిత్రపై తయారు చేసిన డాక్యుమెంటరీని కేటీఆర్ విడుదల చేశారు.

### భవిష్యత్ విద్యుత్ అవసరాలే కొత్త ప్రాజెక్టుల లక్ష్యం

భట్టి వెల్లడించారు. 2025–26లోనే 7,163 మెగావాట్ల లోటు ఉంటుందని, 2034–35 నాటికి ఇది 60–85 వేల మెగావాట్ల వరకు పెరిగే అవకాశముందని తెలిపారు. డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సాగునీటి అవసరాలు పెరిగే కొద్దీ డిమాండ్ మరింత ఉద్ధృతమవుతుందని చెప్పారు. సౌర, పవన, స్టోరేజ్ రంగాల్లో గత ప్రభుత్వంలో సమగ్ర ప్రణాళికలు లేకపోవడంతో రాష్ట్రం వెనుకబడిందని విమర్శించారు. సంప్రదాయేతర విద్యుత్‌లో ఉన్న లోటు 2035 నాటికి ఐదున్నర లక్షల యూనిట్లకు చేరవచ్చని తెలిపారు. అలాగే, "థర్మల్ ఉత్పత్తిని పెంచకపోతే గ్రిడ్ స్థిరత్వం దెబ్బతింటుంది. ఒకసారి గ్రిడ్ కుప్పకూలితే రోజుకి రూ. 1,500–2,000 కోట్ల నష్టం తప్పదు" అని హెచ్చరించారు. రామగుండం కొత్త యూనిట్, మక్తల్ వద్ద ప్రతిపాదిత ప్లాంట్లపై ప్రభుత్వం ఇప్పటికే ఆలోచనలు ప్రారంభించిందని భట్టి తెలిపారు. థర్మల్ యూనిట్ల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచి అత్యల్ప ధరల్లోనే పనులు అప్పగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### విద్యుత్ గణాంకాల్లో గందరగోళం

ఇదే మొదటిసారి కాదని ఎద్దేవా చేశారు. 2023లో సోలార్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీని శ్వేతపత్రంలో 6,123 మెగావాట్లుగా చూపించారు. అయితే డిప్యూటీ సీఎం పీపీపీటీలో 2025 నాటికి అది 5,415 మెగావాట్లుగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. "ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ తగ్గిపోవడం సాధ్యమేనా? గణాంకాలు రూపొందించినవారు ఒక దానితో మరొకటి సరిపోల్చి చూశారా?" అంటూ ఆయన ప్రశ్నించారు. అలాగే, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీల్లో కూడా 26,212 మెగావాట్ల ప్రస్తుత కెపాసిటీ, 2029%–%30 లక్ష్యంగా 49,104 మెగావాట్లు చూపుతున్నా, కేబినెట్ తాజా నిర్ణయాలు మాత్రం పాలసీకి విరుద్ధంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, మరోవైపు 2,400 మెగావాట్ల థర్మల్ యూనిట్ల నిర్మాణాన్ని అత్యవసరంగా ప్రకటించడం సందేహాస్పదమని హరీశ్రావు వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులపై రూ. 50,000 కోట్ల వ్యయం అంచనా. ఇందులో 30–40% కమీషన్లే ఉద్దేశమా?" అని కూడా ఆరోపించారు. మక్తల్‌లో ప్రతిపాదించిన థర్మల్ యూనిట్‌పై మంత్రి శ్రీధర్‌బాబు ఒక్కోసారి ఒక్కో రకం వివరణ ఇస్తున్నారని, రామగుండం ఖర్చులపై కూడా కేబినెట్‌లో చెప్పినది – ఇప్పుడు చెబుతున్నది పరస్పర విరుద్ధమని అన్నారు. మెగావాట్‌కు రూ. 14 కోట్లు ఖర్చు అవుతుందని ముందుగా చెప్పి, ఇప్పుడు "డీపీఆర్ ఇంకా కాలేదు" అని వెనక్కి తగ్గడం బాధ్యతా రాహిత్యమని విమర్శించారు. "అధికారులు ఇచ్చిన వివరాలను చదవడమే తప్ప, వాటిని పరిశీలించి ప్రజలకు సరైన సమాచారం ఇవ్వాలనే బాధ్యత మంత్రుల్లో కనిపించడం లేదు" అని అన్నారు. మహిళా సంఘాలకు 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు అప్పగిస్తామన్న ప్రకటనలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## అధిష్ఠానం మాటే మా నిర్ణయం

**::: సిద్ధరామయ్య-డీకే ఐక్య ప్రకటన**

**సీఎం, డిప్యూటీ సిఎం భేటీతో నాయకత్వ వివాదానికి ముగింపు సంకేతాలు**

**హైకమాండ్ నిర్ణయానికి ఇద్దరూ కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ**

**వచ్చే ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ**

**బీజేపీ-జేడీఎస్ ఆరోపణలు రాజకీయ ప్రజ్ఞాపూర్వకమని విమర్శ**

బెంగళూరు : బెంగళూరులో నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మరియు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అల్పాహార భేటీ అనంతరం ఒకే తీరు ప్రదర్శించారు. నాయకత్వ మార్పు చర్చను శాంతపరిచే ప్రయత్నంగా ఇద్దరు నేతలు కలిసి మీడియా ఎదుట నిలిచి, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికే తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సీఎం అధికారిక నివాసం కావేరిలో జరిగిన ఈ భేటీతో నెల రోజులుగా కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడుతుందని ఇద్దరూ సూచించారు. "మా ఇద్దరి మధ్య విభేదాలు లేవు, గతంలో కలిసి పనిచేశాం, ఇకముందూ అలాగే ముందుకు సాగుతాం," అని సిద్ధరామయ్య తెలిపారు. భవిష్యత్ ఎన్నికలపై, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనే వ్యూహాలపై ముఖ్యమైన చర్చ జరిగినట్లు ఆయన వివరించారు. "అవిశ్వాస తీర్మానం గురించి కథనాలు వినిపిస్తున్నాయి. కానీ మా బలం 140. ప్రతిపక్షాలు కలిసినా సంఖ్య అంతకుమించి రాదు. అందువల్ల ఆ అంశం నిలదొక్కుకోదు," అని అన్నారు. డీకే శివకుమార్ కూడా సిఎం చేసిన ప్రతి వ్యాఖ్యకు మద్దతు ప్రకటించారు. "నాయకత్వంపై అధిష్ఠానం ఏ నిర్ణయించినా అదే అమలు. పార్టీ పెద్దలు సూచించినంతవరకు నేను వేచి ఉన్నాను. ఇంకా ఎప్పుడైనా వెళ్లమంటే వెళ్తాను," అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, మున్ముందు సీఎం సిద్ధరామయ్య కూడా తన నివాసానికి భోజనానికి వస్తారని తెలిపారు. వర్గ రాజకీయాలపై వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, "మా ఇద్దరి మధ్య విభేదాల్లేవు. మేం కాంగ్రెస్ వర్గం ౧ అంతే. క్రమశిక్షణ మా పార్టీ బలం," అని డీకే అన్నారు. హైకమాండ్ సూచనలతో జరిగిన ఈ భేటీలో గత ఒప్పందం, నాయకత్వ మార్పు సమయం, మంత్రివర్గ విస్తరణ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అగ్రనేతల సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఖర్గే–రాహుల్ చర్చల అనంతరం, ఆదివారం సోనియా గాంధీ సమక్షంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి.

# దీక్షా దివాస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుంది

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్



సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): దీక్షా దివాస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. దీక్ష దివాస్ చరిత్రలో చిరకాలంగా నిలిచిపోతుందన్నారు. ఒక నిర్ణయం రాష్ట్ర రాజకీయాలను తెలంగాణ భవిష్యత్తును మార్చిందన్నారు. తెలంగాణ జైత్రయాత్రో లేదా కేసీఆర్ శవయాత్రో అని నినదించి 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని గుర్తు చేశారు. అదే సరికొత్త చరిత్రకు నాంది పలికిందని పేర్కొన్నారు.

ఉద్యమ కాలంలో కూడా కనిపించని నిరంకుశత్వాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదర్శిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి కారణం కేసిఆర్ చేసిన దీక్ష దివాస్ వల్లే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ఎవరి ప్రాణాలు పణంగా పెట్టొద్దు నేనే దీక్ష చేస్తానని విద్యార్థులు, ఉద్యమకారులు అంత కదనరంగంలో దుకండీ అంటూ దీక్ష సాగించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ దీక్షకు మద్దత్తుగా ఉస్మానియా యూనివర్సిటీలో సాగిన ఉద్యమం, విద్యార్థులు చేసిన పోరాటం యావత్తు తెలంగాణను ఉద్యమం వైపు మళ్లించిందన్నారు. కెసిఆర్ పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగితే, నేడు ప్రజాపాలన పేరుతో నిర్బంధాలకు గురిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. చారిత్రాత్మకమైన దీక్షా దివాస్ రోజును గుర్తు చేస్తూ ఓయూ లో ఫ్లెక్సీలు వేస్తే వాటిని చింపేయడం, ఓయూ లో పోలీసులను నింపేయడం,ప్రజాస్వామ్య విలువల్ని తుడిచివేయడమే అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు విద్యా సాగర్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తొట్ల స్వామి, కడారి స్వామి, తుంగ బాలు, కోతి విజయ్ రాష్ట్ర నాయకులు శిగ వెంకటేష్,జంగయ్య,హరిబాబు,శశిపాల్ శశిపాల్, నవీన్ గౌడ్,దశరథ్, కాటం శివ, బొల్లు నాగరాజు, నాగారం ప్రశాంత్, కొంపెల్లి నరేష్,మిథున్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర, రాకేష్,రామకృష్ణ గ్రేటర్ విద్యార్థి విభాగం నాయకులు నితీష్, నవీన్, ప్రశాంత్, రాహుల్, విశాల్, రెహమాత్, ఆఫ్రిద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

కుత్బుల్లాపూర్ నవంబర్ 29( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవము నిర్వహించామని కాలని ప్రెసిడెంట్ ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,గాజులరామారం రెవెన్యూ ఇనస్పెక్టర్, జి ఎచ్ ఏం సి అధికారులు, ఎచ్.ఏం. డబ్ల్యూ. ఎస్. ఎస్. జనరల్ మేనేజర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల హక్కుల గురించి పౌర సేవల గురించి ప్రజలకు వివరించారు, ప్రజలు వివిధ సమస్యల పై అధికారులకు వినతి పత్రం ఇచ్చారు, తహసీల్దార్ అశోక్ కుమార్ ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు జేమ్స్, ప్రేమ్ కుమార్, బుచ్చయ్య,ముత్యపాగ నర్సింగ్ రావ్, కో గోపాల్,పాండు, మేకల సత్యనారాయణ, మాజీ హెడ్ మాస్టర్ పుండరికం,మహిళ నాయకులు రాణి, తదితరులు పాల్గొన్నారు.



## దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్ అని.. తెలంగాణ ఉద్యమ పోరాటానికి ఇదో చరిత్ర.. ఈ దీక్ష దివాసే... తెలంగాణ రాష్ట్రం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షను స్మరించుకుంటూ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం %-% గండిమైసమ్మ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...

కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు.గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు , బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

### జెడ్.సి హేమంత్ భోర్కడేకు వినతి పత్రం అందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, నవంబర్ 29( వాయిస్ టుడే): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే కు గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ సుదీర్ఘంగా వివరించారు. రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా , కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, తక్షణమే నూతన రోడ్లు నిర్మించాలని అదేవిధంగా డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ను కోరారు. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ను కోరారు. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పోరాటం

### మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మేడ్చల్? జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1లోని మహాత్మగాంధి విగ్రహం వద్ద నిర్వహించిన జర్నలిస్ట్ మహా ధర్నా కర పత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మామిడాల రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తరువాత అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్? ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులను మచ్చిక చేసుకోవడానికి కల్లబొల్లి కబుర్లు చెబుతూ ఎన్నికల అనంతరం పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. కాంగ్రెస్? పార్టీ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇస్తామని ప్రకటించిన విధంగా జర్నలిస్టులకు అందవలసి హక్కులను, సంక్షేమ ఫలాలను అందించేలా చూడలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు రావలసిన హక్కుల కోసం డిసెంబర్? 3వ తేదిన సమాచార శాఖ కార్యాలయం ముందు పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపరు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా క్రమశిక్షణ కమిటి కన్వీనర్ పరమేష్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.ఏ. కరీ.మ్, జిల్లా నాయకుడు పి. గంగరాజు, సామాల రాము, చంద్రకుమార్?, హరిబాబు, కావురి ప్రవీణ్, సాగర్ రెడ్డి, రాజు, వెంకటేష్?, రాకేష్?, హరి, అంబటి వెంకట్?, హరికృష్ణా, ఆనంద్?, చంద్రకాంత్? రెడ్డి, శ్రీకాంత్?, పవన్,మారుతి సాగర్?, సోమిరెడ్డి, అనిల్? తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 29(వాయిస్ టుడే): టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, తెలంగాణ మంత్రుల నివాసంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం కలిసి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రకాశ్‌నగర్, బేగంపేట్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్, విశాల్ సూదంతో కలిసి ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి సమర్పించారు. ప్రణాళికను సమీక్షించిన మంత్రి కొన్ని మార్పు చేర్పులను సూచించారు. అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి ఎండోమెంట్స్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎండోమెంట్స్ మంత్రి కొండ సురేఖతో ఈ విషయంలో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, వి. చిరంజీవి, కృష్ణరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ మరో మారు ముఖ్యమంత్రి చేసేవరకు ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పనిచేయాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన "దీక్షా దివాస్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ అనేది వయసుకు మాత్రమే... ప్రజాసేవకు కాదు

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...

కుత్బుల్లాపూర్ నవంబర్ 29(వాయిస్ టుడే): 132 – జీడిమెట్ల డివిజన్ స్వాగత్ గ్రాండ్ హోటల్ నందు నిర్వహించిన కుత్బుల్లాపూర్ సర్కిల్ టాక్స్ ఇన్స్పెక్టర్ మెండు శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మెండు శ్రీనివాస్ రెడ్డి – విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుదీర్ఘ కాలం దాదాపు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో వారి సేవలను అందించి ట్యాక్స్ ఇన్స్పెక్టర్ గా పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డి వయసురీత్యా మాత్రమే పదవీ విరమణ అని, ప్రజా సేవకు పదవి విరమణ ఉండదని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ – గాజుల రామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థుల మెరిసిన ప్రతిభ

కుత్బుల్లాపూర్ నవంబర్ 29(వాయిస్ టుడే): ఉస్మానియా యూనివర్సిటీ గ్రౌండ్లో యుపిఎస్ అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్. హైదరాబాద్ నవంబర్ 28 శుక్రవారం నాడు నిర్వహించిన యు బి ఎస్ అథ్లెటిక్ స్పోర్ట్స్మీట్లో కుత్బుల్లాపూర్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రత్యేకంగా నిలిచారు. అండర్ 15 బాలురు బాలికల విభాగాల్లో జరిగిన వంద మీటర్ల పరుగు పందెంలో పి సిద్దార్థ మరియు జి శ్రద్ధ అద్భుత ప్రదర్శనతో మొదటి స్థానాలను దక్కించుకున్నారు. త్రో బాల్ లాంగ్ జంప్ వంటి ఇతర విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు ఎస్ తేజశ్రీ బి నవ్య శ్రీ లు కూడా తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అర్జున అవార్డు గ్రహీతలు జేజే శోభ మరియు కే మృదుల ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు. అలాగే నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు డిసెంబర్ 18 2025 నా గచ్చిబౌలి స్టేడియంలో జరగబోయే ఫైనల్స్ కు అర్హత సాధించటం విశేషం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అభినందిస్తూ సన్మానించారు. ఈ విజయాల సందర్భంగా నాలా జై కాం స్కూల్ కరస్పాండెంట్ ఎంవై రాజేష్ కుమార్ విద్యార్థులను అభినందించి ఇంకా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని దీవించారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 29( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల బస్ డిపో ఉద్యోగి, సి.ఎచ్.గురునాథ్ రెడ్డి (డి.ఐ) పదవి విరమణ కార్యక్రమం లో పాల్గిని సల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని గురునాథ్ రెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు, ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి తోటి ఉద్యోగస్తులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 30 నవంబరు 2025




## ఉద్యమాన్ని మలుపుతిప్పిన మైలురాయి దీక్షా దివాస్

### రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాసరెడ్డి..

సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పి మైలురాయిగా నిలిచిన దీక్ష దివాస్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం రాంనగర్ మాజీ అధ్యక్షులు రేషన్ మల్లేష్,సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమం లో భాగంగా రామ్ నగర్ చౌరస్తా వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పి మైలురాయిగా నిలిచిన దీక్ష దివాస్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ 2001లో ఉద్యమం ప్రారంభించి అన్ని వర్గాలకు ఏకతాటిపైకి తెచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ దీక్ష చేపట్టారని, కెసిఆర్ దీక్ష ఒక చరిత్ర అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్, నేత శ్రీనివాస్, కలవ గోపి, ఎర్రం శేఖర్, రాంనగర్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, రమేష్ సత్యనారాయణ వెంకట్రావు అరుణ్ వెంకటేష్ రాజేష్ అమిత్ శ్రీహరి,రమేష్,పాలమూరు వెంకట్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్యాగ ఫలమే రాష్ట్ర ఆవిర్భావం

### ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి




సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): కెసిఆర్ త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భామని టిఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కొండ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ.ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ ఆనాటి ఉద్యమ ఘట్టాలను, దీక్ష దివస్ ప్రాధాన్యతను మరోసారి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదన్నారు.కేసీఆర్ అనే మూడు అక్షరాలు లేకుంటే తెలంగాణ లేదన్నది జగమెరిగిన సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, సోమ సుందర్, శ్రీనివాస్, శివ ముదిరాజ్, బాబు, గోరక్ నాథ్, టిల్లు, జార్జ్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్శిటీలో Arithmetic & Logical Reasoning శిక్షణకు విద్యార్థుల భారీ స్పందన




హైదరాబాద్: నవంబర్ 29బీ( వాయిస్ టూ డే) ఉస్మానియా యూనివర్శిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (HCDC) ఆధ్వర్యంలో నవంబర్ 26 నుంచి CFRD భవనంలోని ఈ–క్లాస్‌రూమ్‌లో ప్రారంభమైన మూడు రోజుల Arithmetic and Logical Reasoning శిక్షణ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని HCDC డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ చరణ్ మరియు కోఆర్డినేటర్ డా. ఉ. సూర్యవల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విజయ చరణ్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కరణ, సంఖ్యాపరమైన సామర్థ్యం ఉద్యోగ అవకాశాల్లో కీలకమని పేర్కొన్నారు. డా. సూర్యవల్లి మాట్లాడుతూ, MNCల నియామకాలు మరియు ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో అప్టిట్యూడ్ మొదటి దశగా ఉండటంతో, ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సమయపరిమితి పరీక్షల్లో షార్ట్‌కట్ పద్ధతులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## MS కళాశాలలపై చేతులెత్తేసిన ఉస్మానియా యూనివర్సిటీ

### హరి ప్రసాద్ ఎబివిపి



హైద్రాబాద్ (వాయిస్ టుడే):ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ 2వ సంవత్సరం 3వ సెమిస్టర్, 3వ సంవత్సరం 5వ సెమిస్టర్ నిర్వహించే పరీక్షలలో మలక్‌పేట్ ఎం.ఎస్ కాలేజ్‌లో మాస్ కాపీయింగ్ పరీక్షా కేంద్రంలోనే పుస్తకాలు, సెల్‌ఫోన్లు ముందుపెట్టి పరీక్ష రాసిన విద్యార్థులు స్క్వాడ్ వస్తోందనే సమాచారం రావడంతో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు రోడ్డు పై విసిరేయడం జరిగింది వెంటనే ఈ విషయం పై కళాశాలల యాజమాన్యంపై యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని హరిప్రసాద్ హెచ్చరించాడు.

# పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టేవరకు పోరాటం చేయాలి

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే వరకు పోరాటం చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. శనివారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై సర్పంచ్ ఎన్నికలు ఆపే చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, జస్టిస్ చంద్రకుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ. రిజర్వేషన్ ల సాధనకై ఎన్ని పోరాటాలు చేసిన అంతిమంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెడితేనే రిజర్వేషన్లు సాధించుకోగలమని ఆ దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. రాజ్యాంగ సవరణ చేసి విద్య ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక సంస్థలే కాకుండా అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సర్పంచ్ ఎన్నికలు ఆపే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలను తీవ్రంగా అన్యాయం చేశారని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీహార్ ఎన్నికల వరకు కాలయాపన చేశారన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే తమ అన్యాయ ప్రవృత్తిని బయటకు తీసారని ఎద్దేవా చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అనే అంశాన్ని పాతాళాన్ని తొక్కి 70 సంవత్సరాలుగా బీసీలకు రావాల్సిన వాటా రాకుండా చేసే కుట్రలను కొనసాగించడానికి కేంద్రం రాష్ట్రం ప్రభుత్వాలు వారి ఆధీనంలోని రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి వ్యవస్థలు అగ్రవర్ణ ప్రతిపక్ష కారణంగా అప్పటికే పోటీ పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్లు ఆపే రాజకీయ ఈ కుట్ర నాటకాన్ని దగ్గరిను నడిపిన రాష్ట్ర రెడ్డి ప్రభుత్వం సమన్వయర్ కేంద్ర రెడ్డి మంత్రి సహకరించిన బ్రాహ్మణవాడ కేంద్ర ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు రాకముందే తాము చేసిన అన్యాయాన్ని సవరించుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ద్వంద వైఖరి మాని బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూసే పద్ధతిని మానుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ యాదవ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్, బీసీ జెసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు పి సతీష్, పురుషోత్తం, సంతోష్, నాగు నగేష్, పద్మారావు, సత్యనారాయణ పటేల్, శ్రీనివాస్, శ్రీకాంత్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి...**

**త్వరలో సంఘాలతో భేటి,**

**సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి హామీ**



సికింద్రాబాద్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, పి రాధిక, గుడిగ రఘు, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ స్కీం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇండ్లస్థలాల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని కోరారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా... రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి పొంగులేటి...త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ లను కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.



## బతుకు బండి ఆగమాయె!

### కారు ఢీకొని డ్రైవర్ దుర్మరణం

కేపీహెచ్‌బీకాలనీ: రాత్రింబవళ్లు కష్టపడుతూ భార్య, కుమారుడి(10)ని పోషించుకుంటున్న ఓ డ్రైవర్‌ను రోడ్డు ప్రమాదం కబళించింది. కేపీహెచ్‌బీ ఠాణా పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన బండి సంతోశ్ కుమార్ (44) ఉదయం బస్సు, రాత్రిళ్లు ప్రైవేటు వాటర్ ట్యాంకర్ నడుపుతారు. ట్యాంకర్ ట్రిప్పులు వేసే క్రమంలో శనివారం తెల్లవారుజామున వాహనాన్ని జాతీయ రహదారిలో విభాగిని ఆనుకుని నిలిపి కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్‌కు నీళ్లు ఎక్కిస్తున్నారు.ఐట్యాంకర్ వెనుక రెండు పక్కలా ఇండికేటర్లు వేశారు. గుర్తించేందుకు రోడ్డుపై కోన్స్ పెట్టారు. ఇవన్నీ గమనించని కారు నడుపుతున్న వ్యక్తి వేగంగా వచ్చి ట్యాంకర్ వెనుక నిలబడిన సంతోశ్‌ను ఢీకొట్టాడు. ట్యాంకర్, కారు మధ్యలో ఇరుక్కుపోయిన ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందారు కారుపై 'పోలీస్' అని రాసి ఉంది. నడుపుతున్న వ్యక్తి బాలాపూర్‌కు చెందిన సాయికిరణ్‌గా గుర్తించారు. చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ క్యాంపునకు చెందిన ఏఎస్సై కుమారుడని తెలిసింది.






# హైదరాబాద్‌లో బీసీ పోరుబాటు ర్యాలీ

### జీవో 46 రద్దు, 42% రిజర్వేషన్ల అమలు కోరుతూ బీసీ సంఘాల ఆగ్రహ దీప్తి

హైదరాబాద్, శనివారం: రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు నగరంలో భారీ బీసీ పోరుబాట ర్యాలీ జరిగింది. బసిరాబాగు సర్కిల్ చౌరస్తా నుండి బాబు జగ్జీవనరావు చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో బీసీ కుల సంఘాల నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఆయన కుమారుడు డాక్టర్ అరుణ్ కుమార్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుల భరణం కోలా కృష్ణమోహన్ తదితరులు ర్యాలీకి నేతృత్వం వహించారు. బీసీ జేఏసీ స్టేట్ కన్వీనర్ డాక్టర్ కొండ దేవయ్య పటేల్, తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తదితరులు సభను ఉద్దేశించి మాట్లాడారు.

**"జీవో 46 బీసీల గొంతు నొక్కే నిర్ణయం"**

**– డాక్టర్ కొండ దేవయ్య పటేల్**

సభలో మాట్లాడుతూ డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు: "తెలంగాణలో 2.5 కోట్ల బీసీ జనాభా ఉన్నప్పుడు, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు జీవో 46 ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలను జరపడం అంటే బీసీల హక్కులను తగ్గించే ప్రయత్నమే. ఇది బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టే" అని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు రిజర్వేషన్ అమలు విషయంలో హామీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. "రిజర్వేషన్లు ముఖ్యమా? లేక ఎన్నికలేననా ముఖ్యమా?" అని ప్రశ్నించారు.

"జీవో 46 రద్దు – రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలి" డాక్టర్ దేవయ్య పటేల్ అదనంగా పేర్కొన్నారు:

జీవో 46 ను వెంటనే రద్దు చేయాలి, బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలి, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి బీసీల కోసం పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు తీసుకురావాలి ఇండియా కూటమిలోని ఎంపీలు అందరూ కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి బీసీలపై జరుగుతున్న వివక్షను వివరించాలని పిలుపునిచ్చారు."42% రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది"

"ప్రభుత్వం మా మాట వినకపోతే బలవంతంగా ఎన్నికలు జరిపితే బీసీల ఉద్యమం ఆగదు. 42% రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు మా పోరుబాటు కొనసాగుతుంది" అని డాక్టర్ దేవయ్య పటేల్ హెచ్చరించారు.



## చిరు వ్యాపారి ఢిల్లీకి ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 29 (వాయిస్ టుడే) గోదావరిఖని: జనవరి 26, 2026 న న్యూఢిల్లీలో జరిగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొనడానికి అల్లూరు ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల కు ప్రభుత్వ%శీ% తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జల్దా అరుణ శ్రీ స్వయంగా అభినందనలు తెలిపారు. చిరు వ్యాపారిగా పి ఎం స్వనిధి పథకంలో పేరు నమోదు చేసుకొని 2020 సంవత్సరంలో మొదటి విడత ఋణం రూ. 10,000/- పొంది తన ఇంట్లో ఒక చిన్న కిరాణా దుకాణం ప్రారంభించిన ఆమె సకాలంలో ఆ రుణం తీర్చి రెండవ విడత రూ 20,000/-తో అందులోనే చీరల వ్యాపారాన్ని కూడా నిర్వహించడం ఆరంభించింది. వ్యాపారం విజయవంతంగా సాగుతుండంతో ఇటీవల మూడవ విడత రుణం రూ. 50,000/- కూడా పొంది వ్యాపారాన్ని విస్తరించింది. కాగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందించిన క్యాష్ బ్యాక్ ప్రోత్సాహకాన్ని కూడా సద్వినియోగం చేసుకొని అత్యధికంగా రూ. 5,340/- క్యాష్ బ్యాక్ సంపాదించింది. దీంతో జనవరి 26, 2026న న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తన భర్త బాలసాని రవికుమార్ గౌడ్‌తో కలిసి పాల్గొనడానికి మిషన్ డైరెక్టర్ , మెప్మా నుండి ఆహ్వానం లభించింది.



## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి

**బిజెపి జిల్లాధ్యక్షులు రెడ్డవేణి గోపి**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డవేణి గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని, ఉజ్వల గ్యాస్, రేషన్ బియ్యం, నరేగా పనులు, పీఎంజీఎస్‌వై రోడ్లు, వీధి దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సీఆర్ఐఎఫ్ నిధులతో రోడ్ల విస్తరణకు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హామీలపై నమ్మకం పెట్టవద్దని, బీజేపీ మద్దతు సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే గ్రామానికి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు అందిస్తామని హామీని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం, మండల ఇన్‌చార్జ్ దుబాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, బొంగోని అశోక్ గౌడ్, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండమ్ శ్రీనివాస్ రెడ్డి, పాలోజు రాజేంద్రప్రసాద్, సుంకపాక ప్రభు, సారంపల్లి రాజు, అమీరిశెట్టి గంగయ్య, స్వామి కుమార్, అలాగే సూదుల సాయికుమార్, రమేష్, ధర్మేంద్ర, వినోద్, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల శ్రీనివాస్ మరణం తీరనిలోటు

**హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**

తొర్రూరు, నవంబర్ 29 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ నవంబర్ 29 శనివారం పరిధిలోని స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా అన్నారం రోడ్డు విశ్రాంతిభవనం దగ్గరఅమ్మాపురం గ్రామానికి చెందిన కానుక రిపోర్టర్ గౌడ సంఘం నాయకులు మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నాయకులు మాచర్ల శ్రీనివాస్ సంతాప దినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్. జర్నలిస్టులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఐజేయు సభ్యులు దూలము శ్రీనివాస్. డిజిటల్ మీడియా అధ్యక్షులు వెంకటేశ్వర్లు. వెల్తురి పూర్ణచందర్. అమీర్. కిషన్. రాజేందర్. కృష్ణ రెడ్డి. రాజు. యాదగిరి. బూరుగు శ్రీకాంత్ గౌడ్. డివిజన్ కమిటీ సభ్యులు కొండ్లె ఉమేష్. రాష్ట్ర కమిటీ సభ్యులు దేశ గాని అశోక్ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి. నరేష్. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో జిల్లా కార్యాలయం ప్రారంభం

మందమర్రి నవంబర్ 29 (వాయిస్ టుడే) : మందమర్రి ఏరియా మేడారం సమీపంలోని శ్రీ శ్రీనివాస మ్యారేజ్ బ్యూరో జిల్లా కార్యాలయాన్ని మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గడమల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న సమాజం, వ్యాపారం కారణంగా కుటుంబాలు పిల్లలు,పెద్దలు ఒకరికొకరు దూరంగా ఉండడం ప్రారంభించడంతో వివాహం చేసుకునే అమ్మాయిలు,అబ్బాయిలకు తగిన వధూవరులను కనుగొనడం మరింత కష్టమైన నేపథ్యంలో ఒకరినొకరు సులువుగా తెలుసుకునే విధంగా దాన్ని ఒక సంబంధంగా మార్చుకోవడం చేసిన మా ఏర్పాటే ఈ శ్రీ శ్రీనివాస మ్యారేజ్ బ్యూరో అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బత్తుల కుమారస్వామి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ గమ్యాన్ని మార్చిన చరిత్ర ఆత్మిక రోజు

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**




పెద్దపల్లి జిల్లా: నవంబర్. 29 (వాయిస్ టుడే) గోదావరిఖని: దీక్షా దివస్ ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చారిత్రక ఘట్టమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం దీక్షా దివస్ వేడుకలు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ నాయకురాలు దాసరి ఉషా హజరైయ్యారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో'.. 'కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా' అంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన నినాదం సమరనాదంగా పనిచేసి మొత్తం తెలంగాణ జాతిని ఏకం చేసిందని, 11 రోజుల పోరాటంతో తెలంగాణలో పోరాటం పోటెత్తిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కలిసి వచ్చి తెలంగాణ కావాలని కొట్లాడరని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చి డిసెంబర్ 9 తేదీన కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి అని నవంబర్ 29, 2009వ సంవత్సరం ఉద్యమ చరిత్రలో ఒక ఉజ్వల దృశ్యంగా నిలిచిపోతుందన్నారు.

తెలంగాణ కోసం కలకంటూ, తెలంగాణ జాతి కోసం తన పోరాటాన్ని ఇచ్చి సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. 1952 నుంచి కేసీఆర్ తెలంగాణ కోసం గులాబీ జెండా ఎత్తే వరకు అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ పార్టీతో పాటు సమైక్యవాద శక్తులు ఎక్కడికక్కడ తెలంగాణ ఉద్యమానికి చేసిన ద్రోహాలను, మోసాలను గుర్తుంచుకొని మలిదశ పోరాటంలో ఆ సవాళ్లు అన్నింటిని దాటుకుంటూ ముందుకు సాగిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎన్నో పదవి త్యాగాలు, ఎన్నో రాజీనామాలు చేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. తమ పార్టీ ప్రజా ప్రతినిధులు పదవులకు రాజీనామా చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నేతలు పదవుల కోసం బానిస లెక్క పెదవులు మూసుకుని తెలంగాణకు విద్రోహం చేశారని తెలిపారు.



## వికాస్ పాఠశాలలో వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలు

తొర్రూరు, నవంబర్ 29 వాయిస్ టుడే : పట్టణంలోని వికాస్ పాఠశాలలో శనివారం వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు అనేక రకాల కూరగాయలను మొసలి, వినాయకుడు,పుట్టగొడుగులు,ఎడ్ల బండి, విమానం, పూల మొక్కలు ఎలుక, కుందేలు, ఫ్లవర్ బాస్కెట్ వివిధ రకాల పుష్పాలు వంటి అనేక ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు.ప్రదర్శించిన కూరగాయల యొక్క ప్రాముఖ్యత,వాటిలో ఉండే విటమిన్స్, మినరల్స్ ని చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన అంశాల పట్ల అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాలలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి,శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు,వైస్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

తొర్రూరు, నవంబర్ 29 వాయిస్ టుడే : పదిలో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలని జీఈసీఓ విజయకుమారి తెలిపారు.డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను శనివారం జి ఈ సి ఓ సందర్శించారు.స్టోర్ రూమ్, వంటగది, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అసంపూర్తి పనులు పరిశీలించి సూచనలు చేశారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎస్ ఓ ను ఆదేశించారు.ఈ సందర్భంగా జి ఈ సి ఓ మాట్లాడుతూ....పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి. శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్.**




రాజన్న సిరిసిల్ల జిల్లా. నవంబర్ 29: ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద పరిస్థితులైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కార్యకలాపాల క్యాలెండర్ ను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, %ఋూూ% పి.లక్ష్మణాచారి సమన్వయంతో శనివారం సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు, ఫిర్యాదు బాధ్యత వంటి అంశాలను వివరించారు. పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు .ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల స్మశాన వాటికకు 2 ఎకరాల భూమి కేటాయింపు

రామకృష్ణాపూర్ నవంబర్ 29 (వాయిస్ టుడే): ఆర్కే.పి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు టి.ప్రభుదాసు ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి చెన్నూరు శాసనసభ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి క్రైస్తవుల స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ కోసం మెమోరాండం ఇవ్వగా స్పందించిన కార్మిక శాఖ మంత్రి మంచిర్యాల జిల్లా కలెక్టర్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ లతో మాట్లాడి క్రైస్తవుల స్మశాన వాటిక కోసం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డంప్ యాడ్ పక్కన కొద్ది దూరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించారు. క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై వివరణ ఇస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రెండు ఎకరాల సింగరేణి స్థలాన్ని క్యాతనపల్లి మున్సిపాలిటీ క్రైస్తవుల సమాధుల కోసం సరెండర్ చేశారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ భూమి చుట్టూ హద్దురాళ్ళు ఏర్పాటు చేసి కంచె నిర్మిస్తామని, అందులోనే భాగంగా లైటింగ్, నీటి సదుపాయం కల్పిస్తామని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కాబట్టి పనులు ఒకదాని తర్వాత మరొకటి ప్రారంభిస్తామని అన్నారు. ఆర్కే.పి పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బీమా సామ్యూల్, సెక్రటరీ జాషువా, ట్రెజరర్ రవి రఘుయెల్ మంత్రిని కలిసి క్రైస్తవ సమాజానికి కావలసిన కొన్ని అవసరాలను అడిగినప్పుడు మా కోరిక మేరకు స్మశాన వాటికకు భూమిని ఏర్పాటు చేసినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె.రాజు కి కృతజ్ఞతలు తెలిపారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

తొర్రూరు, నవంబర్ 29 వాయిస్ టుడే : సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు.కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశారు.

ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి



ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేవూరి శ్రీనివాస్, ధరావత్ విమల,రేణుక దేవి,చలువాది సత్యనారాయణ,అనుపమ వంశీ ఉమారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

కొనరావుపేట : (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కోనరావుపేట మండలంలోని పలు ఆర్ఓ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. కోనరావుపేట మండలం లోని కొలనూరు,మల్కపేట, కోనరావుపేట ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసి,ఆయా కేంద్రాల్లో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, నోడల్ అధికారి భారతి, ఎంపీడీఓ స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 29: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసికొల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## తిప్పాపురం గోశాలలో ఈవో తనిఖీలు

వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తిప్పాపురం గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి తనిఖీ చేశారు. గోశాలలో గోవులకు అందిస్తున్న పశుగ్రాసం, మెడిసిన్లు, వాటి ఆరోగ్య పరిస్థితి వంటి వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఈవో రమాదేవి ఆదేశాలు జారీ చేశారు.



## గన్నవరం స్రవంతి హైస్కూల్‌లో క్విజ్ పోటీలు

కృష్ణా జిల్లా-గన్నవరం: 75 వ భారత రాజ్యాంగ దినోత్సవంలి సందర్భంగా స్థానిక స్రవంతి ఉన్నత పాఠశాలలో సబ్-జూనియర్ విభాగంలో 4వ, 5వతరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రథమ స్థానం- పి.లాస్య శ్రీ గ్రూప్ , ద్వితీయ స్థానం - వై .శ్రీ కీర్తి గ్రూపు , తృతీయ స్థానం - పి.స్నేహ శ్రీ గ్రూపు. అదే విధంగా వచ్చే నెల డిశంబరు లో జూనియర్ మరియు సినీయర్ విభాగంలో వ్యాసరచన, వక్తృత్వం , చిత్రలేఖనం అంశాలు పై పోటీలు నిర్వహించబడును. ఈ బహుమతులు 2026 జనవరి 26వతేదిన ప్రధాన చేయబడును. క్విజ్ విజేతకు ప్రిన్సిపాల్ కొమ్మినేని.రామకృష్ణ ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.

# కృష్ణమ్మ ఒడిలో లాంచీ ప్రయాణం

**పర్యాటకులకు అద్భుతమైన ప్రకృతి అనుభూతి**

**అద్భుత నల్లమల అడవుల అందాలను తిలకించే అరుదైన అవకాశం**

**నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచీని ప్రారంభించిన**

**తెలంగాణ టూరిజం వాటర్ ఫీడ్ జనరల్ మేనేజర్ మానవి**



నాగార్జునసాగర్, నవంబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న నాగార్జునసాగర్–శ్రీశైలం లాంచీ ప్రయాణం శనివారం ఘనంగా ప్రారంభమైంది కృష్ణానదిలో పారుతున్న లోతైన నల్లమల అటవీ ప్రాంతం లో కొనసాగి జలయాత్ర లాంచీ ను తెలంగాణ టూరిజం వాటర్ ఫీడ్ జనరల్ మేనేజర్ మానవి,ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవ నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ మేనేజర్ హరి,పాల్గొన్నారు,ఈ సందర్భంగా జీఎం మానవి మాట్లాడుతూ.. లాంచి ప్రయాణం పర్యాటక రంగానికి,ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని పేర్కొన్నారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సాగే ఈ ప్రయాణం,ఉభయ రాష్ట్రాల ప్రజలకు మరపురాని జ్ఞాపకంగా నిలుస్తుంది. పర్యాటకులు తప్పనిసరిగా ఈ లాంచీ ప్రయాణం ద్వారా ప్రకృతి అందాలను ఆస్వాదించాలి,భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాముఅని ఆమె తెలిపారు.లాంచీ ప్రయాణంతో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవాలనుకునే భక్తులకు,ఈ ప్రయాణం ఒక మరుపురాని అనుభూతిగా నిలుస్తుంది,అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ లాంచీ సిబ్బంది పాల్గొన్నారు.

### కృష్ణా నదిపై పర్యాటకుల పరవశం

కృష్ణమ్మ ఒడిలో ఆరు గంటల పాటు సాగే ప్రయాణం పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది సాగర్ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రయాణంలో కృష్ణానదికి ఇరువైపులా విస్తరించి ఉన్న దట్టమైన నల్లమల అడవుల పచ్చదనం కనువిందు చేస్తుంది,లాంచీ బోటులో ప్రయాణిస్తున్న పర్యాటకులు నదీ లోయల సుందర దృశ్యాలను,సహజ సిద్ధమైన కొండ ప్రాంతాలను వీక్షించవచ్చు,ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాదు,నదీ తీర జీవనాన్ని,ప్రకృతి అందాలను దగ్గరగా చూసే ఒక అరుదైన అవకాశం,

### లాంచీ ప్రయాణికుల ధరలు

పర్యాటకశాఖ విధించిన ధరలు వన్ వే పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు 1600 రూపాయలు(5 నుండి10 సంవత్సరంలు), సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3250 రూపాయలు పిల్లలకు 2600 రూపాయలు గా టికెట్లను కేటాయించారు,లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యము లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ టికెట్ల కోసం డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యు టి జి టి డి సి.ఇన్ వెబ్ సైట్లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371, 9848125720, మరియు నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ :7997951023 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు**

హుజూర్ నగర్, నవంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం హుజూర్ నగర్ మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశంలో ప్రజా సమస్యలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.ప్రజల కోసం వారి సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే పార్టీ సీపీఎం అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం అందించిన వారు అవుతారన్నారు.గ్రామాల అభివృద్ధి కొరకు పల్లెలలో ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చి విధంగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన సీపీఎం పార్టీ అని చేశారు.తమ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసిన ఎరువులను సొసైటీల ద్వారా అందుబాటులో ఉంచి విపత్తు సమయంలో నష్టపోయినటువంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న ప్రతి కూలికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని రోజువారి కూలి 700 రూపాయలు ఇవ్వాలన్నారు.అకాల వర్షాలతో నష్టపోయినటువంటి రైతులకు భీమా సౌకర్యం కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన ,హుస్సేన్ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకట చంద్ర, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, చందాల బిక్షం, షేక్ ఖాసిం, సిద్దుల వెంకటయ్య, ఎల్లంశెట్టి వీరస్వామి, మాదూరి నరసింహచారి,తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో దీక్ష దివాష్ నిర్వహించిన బిఆర్ఎస్

**ఉద్యమ స్ఫూర్తిని చాటిన బిఆర్ఎస్ శ్రేణులు**

**అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన నాయకులు**

నాగార్జునసాగర్, నవంబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమం,నవంబర్ 29 కావడంతో ఆ పార్టీ నాయకులు శనివారం నాగార్జునసాగర్ పైలన్ అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు దీక్ష దివాస్ ను ఘనంగా నిర్వహించారు.అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆ తరువాత తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసుకున్నారు,తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి మాట్లాడుతూ,2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలితంగానే కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ దీక్షా దివస్ ఒక మైలురాయి అని కొనియాడారు. ,కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని,భవిష్యత్తులో కూడా రాష్ట్ర హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివనాగులు,సయ్యద్ గౌస్, సయ్యద్ మక్షుద్,మునావత్ లక్ష్మణ్ నాయక్ ,చంద్రమౌళి నాయక్,నకిరేకల్ సైదులు,ఎల్ దేశనాయక్, కాంపల్లి రామస్వామి,దాసరి హనుమంతు,పల్లవోలు శ్రీను,మంద శాంత,ఎం ఎంకోజి, సిరికొండ మధు,షేక్ రఫీ,షేక్ షరీఫ్,షేక్ నజీర్,షేక్ గని,పి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# రెండవ రోజు కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 29: సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. శనివారం రెండవ రోజు కూడా కబడ్డీ పోటీలు కూడా అత్యాధునిక వసతులతో సింథటిక్ కోర్ట్ లపై లైవ్ టెలికాస్ట్ స్క్రీన్ బోర్డ్ లను అమర్చి నిర్వహించడం జరిగింది శనివారం మ్యాచులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ నిన్న ప్రారంభమైన మార్చాలని కొనసాగిస్తూ, మ్యాచ్లను తిలకించడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించుటకు అవకాశం ఇచ్చిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడాలో పాల్గొనాలని అన్నారు.

### రెండవ రోజు మ్యాచ్ వివరాలు

1. మొదటి మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (35) %ఎం% బి.సి.సి.ఎల్ (13) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్ (35) పాయింట్స్ తో గెలుపొందింది.
2. రెండవ మ్యాచ్ ఎం.సి.ఎల్ (22) వర్సెస్ ఈ.సి.ఎల్ (49) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఈ.సి.ఎల్ (49) పాయింట్స్ తో గెలుపొందింది.
3. మూడవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (33) వర్సెస్ ఎస్.ఈ.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.ఈ.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది.
4. నాలుగవ మ్యాచ్ సి.సి.ఎల్ (22) వర్సెస్ బి.సి.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో బి.సి.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది.
5. ఐదవ మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (54) వర్సెస్ ఎస్.సి.సి.ఎల్ - సింగరేణి (24) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్(54) పాయింట్స్ తో గెలుపొందింది. 6. ఆరవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (42) వర్సెస్ ఎం.సి.ఎల్ (23) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎన్.సి.ఎల్ (42) పాయింట్స్ తో గెలుపొందింది.

ఆదివారం ఉదయం మొదటి సెమీఫైనల్ డబ్ల్యుసిఎల్ వర్సెస్ ఎన్.సి.ఎల్ రెండవ సెమీఫైనల్ ఎస్.ఈ.సి.ఎల్ వర్సెస్ ఎస్. సి.సి.ఎల్ కు జరుగునని, ఈ మ్యాచ్లలో గెలుపొందిన కబడ్డీ టీంలకు మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ జరుగుతాయని అనంతరం పోటీలలో గెలిచిన టీం వారికి బహుమతులను సంస్థ ఉన్నతాధికారులతో బహుకరించడం జరుగుతాయని తెలిపారు.

